జై శ్రీమన్నారాయణ!

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో



# కృష్ణాపుష్కర ప్రయుక్త నవాహ్నిక పంచకుండాత్మక బ్రహ్మయజ్ఞము

## KRUSHNA PUSHKARA BRAMHA YAJNAM

**2016 Aug 12 to 23**



ప్రియ భగవద్బంధువులారా! Date: 28.7.2016

## శుభాహ్వానము

పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారు తేది 19.7.2016 నుండి 16.9.2016 వరకు సీతానగరం ఆశ్రమం, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లాలో "చాతుర్మాస్యదీక్ష"ను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి విచ్చేసి, ఆచార్యుల మంగళాశాసనములు పొందవలసినదిగా ప్రేమతో ఆహ్వానిస్తున్నాం!

శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో మంగళగిరిలోని ఎన్.ఆర్.ఐ. మెడికల్ కళాశాల ప్రాంగణంలో తేది 12.8.2016 నుండి 23.8.2016 వరకు 'కృష్ణాపుష్కర ప్రయుక్త నవాహ్నిక బ్రహ్మయజ్ఞం' జరుగనున్నది.

ఈ పవిత్ర కార్యక్రమంలో తామూ సకుటుంబ సపరివారంగా పాల్గొని దైవానుగ్రహంతోపాటు ఆచార్యుల అనుగ్రహం కూడా పొందవలసిందిగా ఆహ్వానిస్తున్నాం.

త్రిమతాచార్యులలో ప్రముఖులైన శ్రీరామానుజాచార్యులు అవతరించి వెయ్యేళ్ళు అయ్యాయి. "విశ్వశరీరి అయిన భగవంతుడు ఒక్కడే. ఆయన దయామయుడు. జాతి, కులం, విద్య, సంపదలతో సంబంధం లేకుండా ఆ దైవంయొక్క ప్రేమను పొందడానికి అందరూ యోగ్యులే" అని మొదటిగ లోకానికి చాటినవారు శ్రీరామానుజాచార్యులు.

సమాజంలో నిర్లక్ష్యానికి గురైన ఉపేక్షిత, దళితవర్గాలకు దేవాలయ ప్రవేశమిచ్చి, మంత్రదీక్షను అనుగ్రహించారు వారు. శ్రీరామానుజాచార్యుల బాటలో బ్రహ్మనాయుడు (మాచర్ల చెన్నకేశవస్వామి సాక్షిగా) వంటివారెందరో నడిచి, "సమతా సందేశాన్ని" ప్రపంచంలో వ్యాప్తిచేసారు.

శ్రీరామానుజ సహస్రాబ్ది వేడుకలను, కృష్ణాపుష్కరాన్ని పురస్కరించుకొని తేది 19.8.2016న శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామివారు ఉపేక్షిత వర్గాలతోపాటు 'సమతా స్నానానికి' పిలుపునిచ్చారు. ఆరోజు ఉ॥ 7గంటల సమయంలో వేలాది భక్తులతో కలిసి శ్రీచిన్నజీయర్‌స్వామివారు సమతా స్నానంలో పాల్గొంటారు. సమతా దీక్షను ప్రకటిస్తారు.

అనంతరం ఉ॥10గం॥ నుండి సా॥ 4గం॥వరకు ఎన్.ఆర్.ఐ. వైద్యకళాశాల ప్రాంగణంలో, శ్రీరామానుజాచార్యుల "సమతా సందేశసభ" జరగనున్నది.

ఈ ఉదాత్త సామాజిక, ధార్మిక చైతన్య ఉద్యమంలో మీ క్రియాశీల భాగస్వామ్యాన్ని సాదరంగా ఆహ్వానిస్తున్నాము! మీ ప్రోత్సాహం ఉపేక్షితవర్గాల ఉన్నతికి ఎప్పుడూ ఉంటుందని విశ్వసిస్తూ....

ఆచార్యసేవలో...

జై శ్రీమన్నారాయణ!

శ్రీకార్యం

**Jeeyar Educational Trust,** Sitanagaram- 522501., Tadepalli, Guntur Dt. A.P. Ph: 08645 272929

NRI Medical College Grounds, Mangalagiri, Guntur Dt., A.P.

Email: jetsitanagaram@yahoo.com www.chinnajeeyar.org